# రాజ్యసభ చైర్మన్ పట్ల సస్పెన్షన్ ఎంపీల తీరు సరికాదు

- రాజ్యాంగ వ్యవస్థను అవహేళన చేయటమే ఇండియా కూటమి సంస్కృతి
- ఒక ఎంపీ అవహేళన చేయడం, రెండో ఎంపీ వీడియో తీయడం సిగ్గుచేటు
- పార్లమెంటు వెలుపల సస్పెన్షన్ ఎంపీల అనుకరించిన తీరు హాస్యాస్పదం
- రాహుల్ గాంధీతో పాటు సస్పెన్షన్ ఎంపీలు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్
- కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద బిజేపీ శ్రేణుల ధర్నా






**కొత్తగూడెం, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ పట్ల రాహుల్ గాంధీ తీరు సరికాదని, ఒక ఎంపీ అవహేళన చేయడం, రెండో ఎంపీ వీడియో తీయడం సిగ్గుచేటని, పార్లమెంటు వెలుపల సస్పెన్షన్ ఎంపీల అనుకరించిన తీరు హాస్యాస్పదమని, ఈ ఘటనపై రాహుల్ గాంధీతో పాటు సస్పెన్షన్ ఎంపీలు వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ డిమాండ్ చేశారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్‌ను కించపరుస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు రాహుల్ గాంధీ తదితరులు చేసిన వెకిలి చేష్టలను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అనుచిత ఘటనలు పార్లమెంట్ ప్రాంగణంలో జరగడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ, సస్పెన్షన్ ఎంపీలు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఆవరణలో విపక్ష కాంగ్రెస్ ఎంపీలు రాజ్యసభ చైర్మన్‌ను అనుకరిస్తూ వారి హావభావాలను చూపెడుతూ ఎగతాళి చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. లోక్‌సభ, రాజ్యసభల నుంచి సామూహిక సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు వెలుపల నిరసన చేస్తున్న విపక్ష ఎంపీలు పగలబడి నవ్వుతుండగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మిమిక్రీని చిత్రీకరించడం సిగ్గుచేటు అన్నారు. ఒక ఎంపీ అవహేళన చేయడం, రెండో ఎంపీ ఆ ఘటనను వీడియో తీయడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో దేశ ఉపాధ్యక్షుడు, రాజ్యసభ చైర్మన్‌ను రాహుల్ గాంధీ, దురహంకార కూటమి సభ్యులు అవమానించడం అహంకారానికి ప్రతీక అని వెంటనే బాద్యులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ తన మొబైల్లో చిత్రీకరించడం చూస్తుంటే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థను అవమానించటమే ఇండియా కూటమి సంస్కృతి అని దుయ్యబట్టారు. రాజ్యసభ చైర్మన్ అవమానించిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని, వారిని రాజ్యాంగ పదవుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు వెంకటేశ్వర్లు , జైన్, కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, అశ్వరావుపేట అసెంబ్లీ కన్వీనర్ గొట్టేపోలు శ్రీనివాస్, పినపాక అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతి, ఇల్లందు అసెబ్లీ కన్వీనర్ గోపి కృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, పైడిపాటి రవీందర్, బిజేఎం వంశీ, నాళ్ళ సోమసుందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, కేశగాని శ్రీనివాస్ గౌడ్, జల్లారపు శ్రీనివాస్, లింగంపల్లి రమేష్,బాలాజీ, రామయ్య, నాగరాజు, మహేష్, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ‘మంథన్ స్కూల్’ వార్షికోత్సవం






**హైదరాబాద్, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

అంతర్జాతీయ స్కూల్స్ గ్రూపునకు చెందిన ‘మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్’ వార్షికోత్సవ వేడుకలు తెల్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్స్ 21 దేశాల్లో 77 బ్రాంచ్ లను కలిగి ఉంది. జూనియర్ కేజీ నుంచి మూడో గ్రేడ్ వరకు ‘ప్రతిబింబ్’ పేరుతోనూ, నాలుగో గ్రేడ్ నుంచి పన్నెండో గ్రేడ్ వరకు ‘రంగ మంథన్’ పేరుతోనూ వేడుకలు జరిగాయి. సంవత్సరం అంతా తరగతి గదిలో జరిగే విష యాలను ప్రతిబింబ్‌లో తెలియజేశారు. సంగీతం, నృత్యం, రంగస్థలం, క్రీడలు, కళలకు సంబంధించిన వాటిని రంగ మంథన్ లో ప్రదర్శించారు. భారతీయ ఆటలు, జీవిత దశలను ‘తమాషా’లో ఆవిష్కరించారు. లైవ్ పెయింటింగ్ ద్వారా థియేటర్లో ఉన్న ఒక యువకుడి గురించి కథ రూపంలో చెప్పారు. ‘యుగాలలో వినోదం’ అనే మ్యూజిక్ స్కిట్ లో గ్రాంఫోన్ నుంచి మొబైల్ ఫోన్ వరకు కాలం ఎలా గడిచిందో చూపించారు. ‘భారత దేశ స్వర్ణయుగం’ అనే రంగంలో దేశ చరిత్ర గొప్పతనాన్ని నాటకం, నృత్యం, సంగీతం రూపంలో చూపించి ఆకట్టుకున్నారు. చివరగా మ్యూజిక్ విద్యార్థులు వివిధ రకాల శబ్ధాలు, రిథమ్ లను వినిపించారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఈ నాలుగు రోజుల ఈవెంట్స్ లలో 1850 మంది విద్యార్థులు ఎనిమిది షోలలో తమ టాలెంట్ ను ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ ప్రతి ప్రదర్శనలోనూ స్పష్టంగా కనిపించిం దన్నారు. ఇది పాఠశాల తాలుకా శక్తివంతమైన, చైతన్యవం తమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శ నలు విద్యార్థుల అద్వితీయ ప్రతిభను ప్రదర్శించడమే కాకుం డా.. విద్యార్థుల సామూహిక శక్తిని సూచిస్తున్నాయని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఐదు వేల మంది పాల్గొన్నారు.

# పండుగలా సింగరేణి
# ఆవిర్భావ వేడుకలు

- ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా సంబురాలు
- సింగరేణి దినోత్సవ వేడుకలకి ఏర్పాట్లు పూర్తి..
- సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ పరిసర వాసులంతా ఆనందించండి
- జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య
- ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రిక ఆవిష్కరణ



**కొత్తగూడెం, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 135 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికను ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు, పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పండుగలా సింగరేణి ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా ముస్తాబవుతోందని, సింగరేణి దినోత్సవ వేడుకలకి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ పరిసర వాసులంతా ఈ వేడుకల్లో పాల్గొని ఆనందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ములో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(సెక్యూరిటీ) బి.ఆర్. దీక్షితులు, జిఎం(ఈఈ అండ్ సిఎస్ఆర్) కవితా నాయుడు, ఏజిఎం (పర్సనల్) కే.శ్రీనివాస రావు, డివై.పిఎం బి.సుశీల్, సీనియర్ పిఓలు టి.శ్రీనివాస రావు, జి.కె.కిరణ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కె.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు పోస్నెట్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.








## సింగరేణి డే వేడుకల ఏర్పాట్లు పరిశీలన

**కొత్తగూడెం, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిసెంబర్ 23వ తేదీన నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లను గురువారం జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కే.బసవయ్య ప్రధాన వేడుకల వేదిక, వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసే స్టాల్స్ ఏర్పాట్ల గురించి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, సింగరేణీయులకు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కావలసిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, సూపర్ బజార్ ఎండి సామ్యూల్ సుధాకర్, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, డిజిఎం(ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, డివై.పిఎం బి.సుశీల్, డివై.ఎస్ఈ (సివిల్) రవి కుమార్, సీనియర్ పిఓ జికే.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడెం, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

ఇటీవల సెక్రటేరియట్‌లోని తన నూతన చాంబర్ లోనికి ప్రవేశించిన శుభ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సినీ, గీత రచయిత, గాయకులు, సమాజ సేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందెల ఆనందరావు, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి దయానందరావు, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర దళిత నాయకుడు పోకల కిరణ్ మాదిగ, కొత్తగూడెం మాజీ జెడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గిద్ల పరంజ్యోతి రావు, కొత్తగూడెం చుంచుపల్లి మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అంతోటి పాల్, అనంత మోహన గౌడ్, శివనాథ్ గౌడ్ తదితరులు తుమ్మలని శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి పూల బొకేలు అందించి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆధార్ నమోదు కేంద్రాలు పెంచాలి

### పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు

**పాల్వంచ, డిసెంబర్21(కెరటం ప్రతినిధి)**

పాల్వంచకి మరిన్ని ఆధార్ కేంద్రాలు మంజూరు చేయాలని, గ్యాస్ కనెక్షన్ కేవైసికి ఏ విధమైన రుసుము చెల్లించనవసరం లేదని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. గురువారం నూకల రంగారావు పాల్వంచ తహశీల్దార్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే 6 గ్యారంటీలకు ఏ విధమైన గడువు తేది లేదని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రజలు ఆధార్ కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో అదనంగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు విజయ్, కట్టా సోమయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.